క్లుప్తంగా

లయన్స్‌క్లబ్ సేవలు వినియోగించుకోండి



అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన చెన్నకిషన్‌రెడ్డి

కడ్తాల్: లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం ప్రధాన కూడలిలో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు- బాలాజీనగర్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 450 మందికి అన్నదానం చేశారు. ఇందులో క్లబ్ ఆమనగల్లు అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, పీఆర్‌ఓ పాష, సభ్యులు వెంకటేశ్, చేగూరి వెంకటేశ్, రాజేందర్‌యాదవ్, బీచ్యానాయక్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికలపై శిక్షణ

మంచాల: నిబంధనల మేరకు ఎన్నికల నియమావళిని అమలు పర్చాలని ఎంపీడీఓ బాల శంకర్ అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలు, వాటి అమలు తీరుపై అధికారులకు అవగాహన కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ రాందాస్, సూపరింటెంట్ అజీమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కకు ఒరిగిన లారీ



కుంగిన లారీ

తుర్కయంజాల్: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి.. ఓ లారీ రోడ్డు పక్కకు ఒరిగింది. దారి సమాంతరంగా లేకపోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సాగర్ రహదారి నుంచి సబ్‌స్టేషన్ మీదుగా తుర్కయంజాల్ గ్రామానికి వచ్చే రోడ్డును హెచ్‌ఎండీఏ నిధులతో ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్మించారు. నిర్మాణం పూర్తయి మూడు నెలలు అవుతున్నా.. రోడ్డుకు ఇరువైపులా సమాంతరంగా మట్టి పోయలేదు. దీంతో సోమవారం లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ.. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డు దిగువకు ఒరిగింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును సమాంతరం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

మాడ్గులకు కృష్ణా జలాలు

మాడ్గుల: దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కృష్ణా జలాల కల నెరవేరింది. ఎట్టకేలకు సోమవారం డి-82 కాల్వల ద్వారా కృష్ణా జలాలు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, నాయకులు కష్ణా జలాలకు దోడ్లపహడ్ గ్రామంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. విజయ డెయిరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ జంగయ్య గౌడ్, నాయకులు కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బారికేడ్లను తొలగించి.. ప్రవాహంలో పయనించి

ఆ రోడ్డు ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఎగువ నుంచి వస్తున్న వరద.. రహదారిని ముంచెత్తి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఆ మార్గం పూర్తిగా జలదిగ్బంధంలో మునిగిపోయింది. రోడ్డు ధ్వంసం అయింది. అయినా వాహనదారులు ప్రవాహంలో పయనిస్తూ ప్రమాదంలో చిక్కుకొంటున్నారు.

అపాయంలో పడుతున్న వాహనదారులు

- అధ్వానంగా ఇంజాపూర్-తొర్రూర్ రోడ్డు
- రక్షణ చర్యలు శూన్యం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



నీటిలో కొట్టుకుపోయిన కారును క్రేన్ సహాయంతో బయటకు తీయిస్తున్న అధికారులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్- తొర్రూర్ రోడ్డు అధ్వానంగా మారింది. డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద భారీగా గోతులు ఏర్పడ్డాయి. ప్రమాదకరంగా వరద ప్రవాహం పోటెత్తుతోంది. అయినా వాహనదారులు ప్రమాదకరమైన దారిలో పయనిస్తూ.. అపయాన్ని కొని తెచ్చుకొంటున్నారు. అయినప్పటికీ.. మున్సిపల్ అధికారులు, పోలీసులు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

బారికేడ్లతో సరి..

మాసబ్ చెరువు నుంచి ఇంజాపూర్‌లోని దిలావర్‌ఖాన్ చెరువుకు నీరు వచ్చే వాగుపై కేవలం 10 రోజుల వ్యవధిలో 20కి పైగా కార్లు రోడ్లపై ఏర్పడ్డ గుంతల్లో పడిపోవడంతో పాటు.. కొన్ని నీటిలో కొట్టుకుపోయాయి. ఒక్క సోమవారం నాడే.. ఒక కారు వాగులో పడిపోగా, మరో కారు గుంతలో కుంగిపోయింది. క్రేన్ల సహాయంతో వాటిని బయటకు తీశారు. ఇక్కడ రోడ్డుపై నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవహించడంతో పాటు.. రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేదు. దీంతో ఈ మార్గంలో వరద పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు వాహనాల రాకపోకలను నిలిపివేయాల్సిన అధికారులు.. కేవలం రెండు వైపులా బారికేడ్లను ఏర్పాటుచేసి చేతులు దులుపుకొన్నారు.

వారించినా వినకుండా..

ఎలాంటి ప్రమాదం జరగకుండా.. ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసులు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. కానీ కొందరు వాహనదారులు వాటిని పక్కకు జరిపి.. ప్రవాహంలో వాహనంతో దూసుకెళ్తున్నారు. స్థానికులు వారించినా.. వినిపించుకోవడం లేదు. ఫలితంగా కొన్ని మీటర్ల దూరం వెళ్లగానే.. గుంతల్లో పడి, వాగులోకి జారిపోతున్నారు. అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా ప్రాణాల మీదకు తెచ్చుకొంటున్నారు. వరుసగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నా.. వాహన చోదకుల్లో మార్పు రావటం లేదు. ఇదే విషయమై.. వనస్థలిపురం సీఐ మహేశ్ గౌడ్‌ను వివరణ కోరగా.. వరద ప్రవాహం మొదలు నుంచి బారికేడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అయినా కొందరు వాటిని తొలగించి ముందుకు వెళ్లేందుకు యత్నించి, ప్రమాదం బారిన పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డితో చర్చించి, రక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు.



గుంతలో కూరుకుపోయిన కారు

రుణాలు సకాలంలో చెల్లించండి

పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ హన్మంత్‌రెడ్డి

మంచాల: రుణాలు సకాలంలో చెల్లించి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) అభివృద్ధికి సహకరించాలని సంఘం చైర్మన్ వెదెరె హన్మంత్‌రెడ్డి అన్నారు. సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా రూ.50 లక్షలు పంట రుణాలు అందించామని తెలిపారు. గతంలో తీసుకున్న రుణ బకాయి రూ.34 కోట్లు ఉందని, వాటిని త్వరగా చెల్లిస్తే కొత్తగా రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సంఘం అభివృద్ధిలో భాగంగా మార్పులు తప్పనిసరన్నారు. ఆరుట్లలో రూ.50 లక్షలతో మార్కెట్ ఏర్పాటు చేశామని, రైతుల సహకారంతో పాల సేకరణ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ బోద్రమోని యాదయ్య, డైరెక్టర్లు సత్యనారాయణ, అరుణమ్మ, జెనిగె వెంకటేశ్, పి.రమేష్, సంఘం సీఈఓ రమేష్, క్యాషియర్ సంతోష్, క్లర్క్ లింగం, సేల్స్‌మెన్ పి.శ్రీకాంత్, సిబ్బంది బుగ్గరాములు, రంగయ్య, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం



పూర్వవిద్యార్థులు



మిత్రులను సన్మానిస్తున్న విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేశ్

కడ్తాల్: అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఎక్కడెక్కడో స్థిరపడిన బ్యాలమిత్రులంతా మూడు దశాబ్దాల అనంతరం ఒకే వేదికగా సందడి చేశారు. ఆప్యాయంగా పలకరించుకుంటూ, నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. మండల పరిధి మైసిగండిలోని ఓ కన్వెన్షన్ హాలులో సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995- 96 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన నాటి విద్యార్థులు.. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న 65 మంది చిననాటి స్నేహితులంతా క్షేమసమాచారం తెలుసుకున్నారు. వారి మధ్య లేని వారిని గుర్తుకు చేకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాటి విదార్థుల్లో ఒకరైన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్ మాట్లాడుతూ.. చదువు విషయంలో ఎవరికి ఎలాంటి సహకారం కావలన్నా.. అందిస్తానని తెలిపారు. అనంతరం ఆయనను మిత్రబృందం సన్మానించింది. కార్యక్రమంలో యాదయ్య, రాఘవేందర్, ఆంజనేయులు, బాలస్వామి, చంద్రయ్య, బాలరాజు, జంగయ్య, బాలయ్య, కిరణ్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుల్తాన్ గఫార్, శ్రీను, అచ్చయ్య, దాస్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఐక్యత తోడ్పాటు



విరాళం అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ తోడ్పాటునందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మాడ్గుల మండలం కాట్రాంతండాలో నూతనంగా నిర్మించిన తుల్జాభవానీ ఆలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి.. ఆలయ నిర్వాహకులకు రూ.1 లక్ష విరాళం అందజేసి మాట్లాడారు. ఈ ఆలయానికి గతంలో రూ.4 లక్షలు ఇచ్చానని, ప్రస్తుతం మరో లక్ష అందజేశానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్రావత్ హంసీ రాంలాల్, ఆలయ కమిటీ సభ్యులు అమర్‌సింగ్, రవీంద్ర, పవన్, నర్సింహ, దేవ్, రాములు, రాజ్‌కుమార్, హరి, రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హైటెన్షన్ లైన్ మార్చండి

కడ్తాల్: వ్యవసాయ పొలాల మీదుగా తీస్తున్న 765కేవీ హైటెన్షన్ సోలార్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ బాధిత రైతులు చేస్తున్న దీక్ష సోమవారానికి 22వ రోజుకు చేరుకుంది. దీక్షకు బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ సంఘీభావం తెలిపారు. ఇందులో సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, పాండు లక్ష్మణ్, గోరటి కృష్ణ, రాములుయాదవ్, రాజేందర్, పర్వత్‌కుమార్, పెంటారెడ్డి, జంగయ్యయాదవ్, వెంకట్‌రాములుగౌడ్ ఉన్నారు

ఉత్తమ లయన్స్‌క్లబ్‌గా ఆమనగల్లు



అవార్డులు అందుకున్న క్లబ్ సభ్యులు

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ జిల్లా 320ఎ పరిధి క్లబ్‌లలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి అత్యుత్తమ క్లబ్‌గా ఆమనగల్లు లయన్స్‌క్లబ్ నిలిచింది. అలాగే 2024- 25 ఏడాదికి క్లబ్ గత అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఉత్తమ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నగరంలోని ఓ కన్వెన్షన్‌హాలులో.. సోమవారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కోటేశ్వర్‌రావ్ అవార్డులు అందజేశారు. అలాగే వైద్య శిబిరాలకు, వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమానికి పర్మినెంట్ ప్రాజెక్ట్‌కు గాను అవార్డులు దక్కాయి. క్లబ్ జిల్లా గవర్నర్ మహేందర్ కుమార్‌రెడ్డి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్‌కుమార్, వైస్ గవర్నర్లు సురేశ్ జిఘ్నాని, శశికాంత్, మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జోన్‌చైర్మన్ లింగయ్య, జిల్లా చైర్మన్ రమేశ్, క్లబ్ సభ్యులు నర్సింహ, సత్యం, పీఆర్‌ఓ పాషా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉద్యమకారులు



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఉద్యమకారులు

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని తెలంగాణ ఉద్యమకారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలాన్ని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేస్తానని చెప్పారు. ఇందులో ఉద్యమకారులు శ్రీనివాస్, జగదీశ్వర్‌యాదవ్, యాదగిరిరెడ్డి, విష్ణువర్ధన్, వీరేశ్‌కుమార్, లక్ష్మణ్, గోపాల్, నారాయణరెడ్డి, జంగయ్యగౌడ్, శివలింగం, బాబులాల్, ఎండీ అస్లం పాల్గొన్నారు.

ఊరేగింపు రథాల వితరణ



బొంగ్లూర్‌లో రథాన్ని అప్పగిస్తున్న రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: దేవతామూర్తులను ఊరేగించేందుకు బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 40 రథాలను వితరణ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి.. పట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లి అందజేశారు. ఒక గ్రామానికి ఇస్తే.. అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. వినాయకుడి విగ్రహాల మొదలు.. గ్రామ దేవతల ప్రతిమల ఊరేగింపు వరకు వినియోగించుకోవాలని కోరారు.

ఆలయాభివృద్ధికి వేతనం వితరణ



సాయి కుటుంబ సభ్యులను సన్మానించిన ఆలయ ఫౌండర్ తదితరులు

యాచారం: కొలువుల కల్పవల్లిగా విలసిల్లుతున్న నందివనపర్తి జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయాభివృద్ధికి ఓ యువకుడు తన మొదటి నెల జీతాన్ని విరాళంగా ఇచ్చి, మొక్కు తీర్చుకున్నాడు. యాచారం గ్రామానికి చెందిన పూరె రజిత, శ్రీనువాస్‌గుప్తా దంపతుల కుమారుడు సాయి తనీష్ యూఎస్‌ఏలో ఎంఎస్ చదివి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. అమ్మవారి దయతోనే విదేశంలో కొలువు వచ్చిందని భావించి, కుటుంబీకులతో కలిసి సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. విరాళంగా నెల జీతం రూ.2,91,699లను ఆలయ ఫౌండర్ సదా వెంకట్‌రెడ్డికి అందజేశారు. భవిష్యత్తులో మరింత సహాయపడతానని తెలిపారు. అనంతరం సాయి కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



కడ్తాల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

ఘనంగా.. సద్దుల బతుకమ్మ

సద్దుల బతుకమ్మ సంబురాలు సోమవారం ఘనంగా జరిగాయి. గడిచిన ఎనిమిది రోజులగా రోజుకో తీరుగా పూలగోపురాలను పేర్చి ఆడిపాడిన అతివలు.. ఆఖరు రోజు సోమవారం తీరొక్క పూలతో తీర్చిదిద్దిన పూల సింగిడిలను వీధుల్లో ప్రతిష్ఠించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆటపాటలతో సందడి చేశారు. మళ్లొచ్చే ఏడాది రావమ్మ గౌరమ్మా.. అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చుకొన్నారు.

–సాక్షి, నెట్‌వర్క్



ఇబ్రహీంపట్నం: పవన్‌పురి కాలనీలో బతుకమ్మ వేడుకలో మహిళలు



ఇబ్రహీంపట్నం: అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన నీటి తొట్టిలో నిమజ్జనం



ఇబ్రహీంపట్నం రూరల్: ఎల్మినేడులో..





యాచారంలో..



కడ్తాల్: బతుకమ్మతో చిన్నారి

సరస్వతీ నమోస్తుతే..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఎనిమిదో రోజు సోమవారం దుర్గామాత సరస్వతిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలు, మండపాల్లో కొలువైన అమ్మవారికి నిర్వాహకులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విశేషపూజలు, హోమం, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

–సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: సరస్వతీ దేవిగా అమ్మవారు



కడ్తాల్: మైసిగండిలో సరస్వతిదేవిగా అన్నపూర్ణేశ్వరి దేవి



ఇబ్రహీంపట్నం: సరస్వతి దేవి అలంకరణలో రాజరాజేశ్వరి



ఇబ్రహీంపట్నం: ఓం శక్తినగర్ కాలనీ మండపంలో దుర్గామాత



కడ్తాల్: మైసిగండిలో.. పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కడ్తాల్‌లో.. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు



ఆమనగల్లు: అమ్మవారికి ఒడిబియ్యం పోసిన మహిళలు



ఆమనగల్లులో..



ఆమనగల్లు: అమ్మవారి సన్నిధిలో నాయకులు తదితరులు



ఆమనగల్లులో హోమం నిర్వహిస్తున్న భక్తులు